మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 10-09-2025 | సంపుటి : 14 | సంచిక :95 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 10-09-2025 | Volume :14 | Issue:95 | Pages:8 | Cost : 3 |

**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

### సీఎం ఇల్లు అయితేనేం.. కూల్చేయాల్సిందే..!

## అందరికీ ఆదర్శంగా రేవంత్ రెడ్డి..



**నమస్తే హైదరాబాద్, సెప్టెంబర్ 09 (నమస్తే హైదరాబాద్)** అభివృద్ధి విషయంలో తరతమ భేదాలు చూడకూడదని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఆ మాటను ఆచరించి చూపి అందరికీ ఆదర్శంగా నిలిచారు. నాగర్‌కర్నూల్ జిల్లా, వంగూరు మండలంలోని సీఎం స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో చేపట్టిన 4 లేన్ల రోడ్డు నిర్మాణ పనుల వేళ.. తన ఇంటి ఇంటి ప్రహరీ అడ్డు రావడంతో మరో ఆలోచన లేకుండా వెంటనే కూల్చేయాలని ఆదేశాలిచ్చి ఆదర్శంగా నిలిచారు. ఈ రోడ్డు విస్తరణలో భాగంగా గ్రామంలోని మొత్తం 43 ఇళ్లను పాక్షికంగా కూల్చేయాల్సి వచ్చింది.

ఈ క్రమంలోనే సీఎం ఆదేశాలతో.. కొండారెడ్డిపల్లిలో రెండు రోజుల క్రితం అధికారులు రేవంత్ రెడ్డి ఇంటి ప్రహరీ గోడను కూడా కూల్చివేశారు. దీనిపై అదనపు కలెక్టర్ దేవసహాయం మాట్లాడుతూ, విస్తరణలో ఇళ్లు కోల్పోయే వారికి పరిహారం అందించాలని 2 నెలల క్రితమే సీఎం తమను ఆదేశించారని, ఆ ఆదేశాల మేరకే రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేసినట్లు వివరించారు. కాగా.. రెండు రోజుల క్రితం అధికారులు ముఖ్యమంత్రి ఇంటి ప్రహరీ గోడను కూల్చివేయడంతో.. ప్రస్తుతం ఆ గోడ పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయి.. ఈ విషయంలో గ్రామస్థులు సీఎం రేవంత్ రెడ్డిని ప్రశంసిస్తున్నారు. సీఎం అయినప్పటికీ.. ఎలాంటి బేధం లేకుండా.. గోడను కూల్చేయాలని అధికారులకు ఆదేశాలివ్వడం.. గ్రేట్ అంటూ అభినందిస్తున్నారు.

### దేశ 15వ ఉపరాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్..

## 152 ఓట్ల మెజార్టీతో ఘన విజయం

**సెప్టెంబర్ 09 (నమస్తే హైదరాబాద్)** ఉపరాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికల్లో సిపి రాధాకృష్ణన్ విజయం సాధించారు. ఆయన దేశ 17వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఎన్నికల్లో ఆయనకు 452 ఓట్లు వచ్చాయి. మరోవైపు, బి సుర్దాసన్ రెడ్డి ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఆయనకు 300 ఓట్లు మాత్రమే పోల్ అయ్యాయి. ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావల్సిన ఓట్లు 377. పోలైన వాటిలో 15 ఓట్లు చెల్లనివిగా గుర్తించారు. దీంతో 152 ఓట్ల మెజార్టీతో రాధాకృష్ణన్ గెలుపొందినట్లు రాజ్యసభ సెక్రటరీ ప్రకటించారు.

ఉప రాష్ట్రపతి పదవికి జరిగి ఎన్నికల్లో అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ విజయం సాధించారు. ఆయనకు 452 ఓట్లు వచ్చాయి. మొత్తం 781 మంది ఎంపీలలో 14 మంది ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. మొత్తం 767 ఓట్లు



పోల్ అయ్యాయి సి.పి. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, బి. సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. దీంతో ఉప రాష్ట్రపతి ఎన్నికలో సి.పి. రాధాకృష్ణన్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి, రాజ్యసభ సెక్రటరీ ప్రకటించారు. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ అభ్యర్థి, మహారాష్ట్ర గవర్నర్ %జూ% రాధాకృష్ణన్ ప్రతిపక్ష పార్టీ ఇండియా బ్లాక్ అభ్యర్థి, మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి %దీ% సుదర్శన్ రెడ్డిపై ఆధిక్యత సంపాదించారు. పార్లమెంట్ హౌస్‌లో ఉదయం 10 గంటలకు ఓటింగ్ ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. ఓట్ల లెక్కింపు సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైంది.

## కేటీఆర్ సవాల్



**హైదరాబాద్, సెప్టెంబరు 9 (నమస్తే హైదరాబాద్)** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకి సంబంధించిన నందినగర్‌లోని నివాసానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఇవాళ(మంగళవారం) వెళ్లారు. ఈ క్రమంలో కేటీఆర్‌తో హరీష్‌రావు పలు కీలక అంశాలపై చర్చించారు. ఏసీబీ కేసు ఇష్యూపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఫార్ములా ఈ-కారు రేసు కేసులో మాజీమంత్రి కేటీఆర్, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఇతర అధికారులు బీఎల్ఎన్ రెడ్డి, కిషన్‌రావు, ఎఫ్‌ఈవోలను ప్రాసిక్యూట్ చేసేందుకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చారు. అయితే, ఈ విషయంపై కేటీఆర్ స్పందించారు. మళ్లీ చెబుతున్నా ఫార్ములా - ఈ కేసులో ఏమీ లేదని... అదో లొట్ట పీసు కేసు అంటూ విమర్శించారు. తాను ఇక్కడే ఉంటానని, ఎవరైనా వచ్చి లై డిటెక్టర్ పరీక్ష చేసుకోవచ్చని సవాల్ చేశారు మాజీ మంత్రి కేటీఆర్. బీఆర్ఎస్ ప్రభుత్వంలో (%దీ=ూ +శీజ%) హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశానని ఉద్ఘాటించారు. రూ.46 కోట్లు గత కేసీఆర్ ప్రభుత్వంలో ఇవ్వమని తానే ఆదేశాలు ఇచ్చానని గుర్తుచేశారు. ఫార్ములా ఈ-కారు రేసు కేసు నిర్వాహకులకు రూ.46 కోట్లు చేరాయని తెలిపారు. రూపాయి కూడా ఎక్కడా తారుమారు కాలేదని స్పష్టం చేశారు. ప్రతి రూపాయికి లెక్క ఉంటే... అవినీతి ఎక్కడ..? , అవినీతి నిరోధకం ఎక్కడ..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రాసిక్యూషన్ చేసినా, ఛార్జ్ షీట్లు వేసినా ఏమీ చేయలేరని చెప్పుకొచ్చారు. తాము మాత్రం కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు, హామీలపై పోరాడతామని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్‌రెడ్డి, తాను ఇద్దరం లై డిటెక్టర్ పరీక్ష ఎదుర్కొందామని ఛాలెంజ్ చేశారు మాజీ మంత్రి కేటీఆర్. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవంం%) హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని విశ్వసించి నిరుద్యోగులు

2లో

## నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు శ్రమించారు: కిషన్‌రెడ్డి

**ఢిల్లీ , సెప్టెంబరు9 (నమస్తే హైదరాబాద్)** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఈమేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు కిషన్‌రెడ్డి. 'భారతదేశ 15వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్‌కి హృదయ పూర్వక శుభాకాంక్షలు. సాధారణ కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించి.. క్రమశిక్షణతో, అకుంఠిత దీక్షతో నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు శ్రమించి ఇవాళ ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన మీ జీవితం స్ఫూర్తిదాయకం. జార?ండ్, తెలంగాణ, పుదుచ్చేరి, మహారాష్ట్ర గవర్నర్‌గా మీరు అందించిన సేవలు గుర్తుండిపోతాయి. రాజకీయ, పరిపాలనా రంగంలో మీ నిబద్ధత, నిజాయితీకి మీరు చేసిన ప్రజాసేవకు ఈ పదవి సరైన గుర్తింపు. రాజ్యసభ చైర్మన్‌గా, ఉపరాష్ట్రపతిగా దేశ రాజ్యాంగానికి మరింత వన్నెతెచ్చేలా మీ పదవీకాలం కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.



## హరీష్‌రావు హాట్ కామెంట్స్

**హైదరాబాద్, సెప్టెంబర్ 09 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ ముఖ్యమంత్రి, గుంపు మేస్త్రి రేవంత్ రెడ్డి.. గోబెల్స్‌కు తాతగా మారిపోయారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ రెడ్డి మాటలు వింటే అబద్ధాలు సైతం ఆత్మహత్య చేసుకుంటాయన్నారు. మంగళవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నీళ్లతోనే సీఎం రేవంత్ రెడ్డి.. మూసీ

2లో



## తిరిగి పార్టీలోకి వచ్చేయండి..



**హైదరాబాద్, సెప్టెంబర్ 09 (నమస్తే హైదరాబాద్)**గత అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీని వీడి బీఆర్ఎస్, బీజేపీలో చేరిన నేతలకు కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం పలుకుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడం, ఇతర నేతలతో విభేదాల కారణంగా కొందరు కాంగ్రెస్ ముఖ్య నేతలు పార్టీని వీడాల్సి వచ్చింది. ఇప్పుడు వారందరినీ తిరిగి పార్టీలోకి తీసుకోవాలని డిసైడ్ అయ్యారు పెద్దలు. ఈ మేరకు టి.పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో భట్టి ప్రతిపాదన పెట్టగా కార్యవర్గం అంతా ఏకగ్రీవంగా ఆమోదం కూడా తెలిపింది. కాంగ్రెస్ పార్టీలో ఏళ్ల తరబడి పనిచేసి ఐడియాలజీ ఉన్న నేతలను చేర్చుకుంటే పార్టీ మరింత బలోపేతం అవుతుందని పీసీసీ భావిస్తోంది. దీంతో మళ్లీ పార్టీలోకి ఎంట్రీ ఇచ్చే పాత నేతలెవరనే దానిపై తీవ్ర చర్చ జరుగుతోంది.

గత అసెంబ్లీ ఎన్నికల ముందు మాజీ పీసీసీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే, పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్‌రెడ్డి పార్టీని వీడారు. అంతేకాకుండా మూల విక్రమ్‌గౌడ్‌తో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయిలో పలువురు కాంగ్రెస్ నేతలు పార్టీ నుంచి వెళ్లిపోయారు. ప్రస్తుతం ఈ నేతలంతా బీఆర్ఎస్, బీజేపీల్లో కొనసాగుతున్నారు. ఇప్పుడు వీరందరినీ తిరిగి పార్టీలోకి ఆహ్వానించడం ద్వారా ఆయా నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం అవుతుందని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది. అందులో భాగంగానే టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు.

ఎన్నికలకు ముందు పార్టీని వీడిన వారిని పార్టీలో చేర్చుకోవడంపై కాంగ్రెస్ పార్టీ

2లో

## రాధాకృష్ణన్ ప్రస్థానం సాగిందీలా..!

**హైదరాబాద్, సెప్టెంబర్ 09 (నమస్తే హైదరాబాద్)**భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ) అభ్యర్థి సి.పి. రాధాకృష్ణన్ విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, ప్రతిపక్ష అభ్యర్థి బి. సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మొత్తం 767 ఓట్లు పోలయ్యాయి. 752 చెల్లుబాటు కాగా, 15 చెల్లలేదు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు మంగళవారం (సెప్టెంబర్ 9) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పార్లమెంట్ హౌస్ లో ఓటింగ్ జరిగింది. మొత్తం 768 మంది ఎంపీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. లోక్ సభ, రాజ్యసభతో సహా భారత పార్లమెంటులో మొత్తం 788 ఎంపీలు ఉన్నారు. ప్రస్తుతం ఉభయ సభల్లో 7 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ విధంగా, మొత్తం 781 ఎంపీలు ఓటు వేయాల్సి వచ్చింది. అందులో 13 మంది ఓటింగ్ లో పాల్గొనలేదు. వారిలో, బీఆర్ఎస్ నుండి నలుగురు, బీజేడీ నుండి ఏడు మంది, అకాలీదళ్ నుండి ఒకరు, ఒక స్వతంత్ర ఎంపీ ఓటు వేయలేదు. ఎన్డీఏ నుండి 427 మంది ఎంపీలు ఓటు వేశారు. రాజ్యసభ జనరల్ సెక్రటరీ పిసి మోదీ ఉప రాష్ట్రపతి ఎన్నికల ఫలితాన్ని ప్రకటించారు.

ఆరోగ్య కారణాల వల్ల జగదీప్ ధంఖర్ తన పదవికి రాజీనామా చేయడంతో జూలై 21, 2025 నుండి ఉపరాష్ట్రపతి పదవి ఖాళీగా ఉంది. జగదీప్ ధన్‌కడ్ రాజీనామా తరువాత బీజేపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించారు.

సీపీ రాధాకృష్ణన్ పూర్తి పేరు చంద్రపురం పొన్నుసామి రాధాకృష్ణన్. అక్టోబర్ 20 , 1957లో తమిళనాడులోని తిరుప్పూర్‌లో జన్మించారు. 1985

2లో



# కేటీఆర్ సవాల్

బీఆర్ఎస్‌ను ఓడించారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే తలరాతలు మారతాయన్న రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నేతల మాటలను నిరుద్యోగులు నమ్మారని పేర్కొన్నారు. కాంగ్రెస్ చెప్పిన రెండు లక్షల ఉద్యోగాలు శతాబ్దపు అతిపెద్ద మోసమని విమర్శించారు. గ్రూప్ వన్ పేపర్ లీక్ అయిందని సమాచారం వచ్చిన వెంటనే మాజీ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకుని పరీక్ష రద్దు చేశారని గుర్తుచేశారు. అవకతవకలు జరిగాయని యువత మొత్తుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఏపీపీఎస్సీలో అమ్ముకున్నట్లే ఇప్పుడు కూడా పోస్టులు అమ్ముకున్నట్లు ఉందని.. అందరినీ కలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. అభ్యర్థులకు అన్యాయం చేయొద్దని, రాజకీయ కోణంలో చూడవద్దని కోరుతున్నామని పేర్కొన్నారు. రీవ్యాల్యుయేషన్‌తో ఫలితం లేదని... గ్రూప్ వన్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. తప్పు ఎక్కడ జరిగిందో నిజం నిగ్గు తేలాలని అన్నారు. జ్యుడీషియల్ కమిషన్ వేసి విచారణ చేయాలని కోరారు. ఈ విషయంలో ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందా... ఎవరి ప్రమేయం ఉందో తేలాలని పేర్కొన్నారు. దోషులు ఎవరో తేలాల్సిందేనని పట్టుబట్టారు మాజీ మంత్రి కేటీఆర్.

భేషజాలకు పోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించాలని కోరారు. ఉద్యోగాల విషయంలో మంత్రులు తలోమాట ఎందుకు చెబుతున్నారని ప్రశ్నించారు. ఇచ్చిన ఉద్యోగాలకే మళ్లీ నియామక పత్రాలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిందని విమర్శించారు. మొన్నటి అసెంబ్లీ సమావేశాలు 15 రోజులు పెట్టాలని డిమాండ్ చేస్తే కేవలం రెండు రోజులు మాత్రమే పెట్టి సీఎం రేవంత్‌రెడ్డి పారిపోయారని ఎద్దేవా చేశారు. ఉద్యోగ నియామకాల విషయంలో రెండు రోజులపాటు ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాలు పెట్టాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని... కానీ సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీకి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని ఆక్షేపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోందని... 6000 ఉద్యోగాలకు మించి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఎన్నికల ముందు మాట ఇచ్చి... ఆ తర్వాత మొఖం చాటేయడం రాజకీయం కాదని విమర్శించారు. గ్రూప్ వన్ విషయంలో రాహుల్ గాంధీ జోక్యం చేసుకుని హైకోర్టు ఆదేశాల ప్రకారం నడుచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పాలని సూచించారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.

## తిరిగి పార్టీలోకి వచ్చేయండి..

ఆచితూచి అడుగులు వేసింది. దీనిపై ఎవరిని పార్టీలోకి తీసుకోవాలి, ఎవరిని తీసుకోవద్దనే దానిపై ముందుగానే అంచనాకు వచ్చింది పీసీసీ. గాంధీభవన్‌లో జరిగిన టీ పీసీసీ విస్తృత స్థాయి మీటింగ్‌లో కూడా పార్టీ వీడిన నేతలను తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతిపాదన తీసుకొచ్చారు. డిప్యూటీ సీఎం చేసిన ప్రతిపాదనకు పీసీసీ కార్యవర్గమంతా ఆమోదం తెలిపింది. దీంతో కాంగ్రెస్ పాత నేతలకు గాంధీ భవన్ గేట్లు తెరుచుకోబోతున్నాయి.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయింది. అంతేకాకుండా త్వరలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగబోతుంది. ఇక స్థానిక సంస్థల ఎన్నికలు సైతం నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. దీంతో సంస్థాగతంగా కాంగ్రెస్ మరింత బలోపేతం కావాలంటే గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఇతర పార్టీల్లో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పాలని నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.భట్టి విక్రమార్క చేసిన ప్రతిపాదనతో త్వరలోనే సీనియర్లు తిరిగి కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉన్నట్లుగా చర్చ జరుగుతోంది. ఎంత మంది మళ్లీ సొంత గూటికి చేరుతారో, పార్టీ మళ్లీ వారికి ఎలాంటి స్థానం కల్పిస్తుందో వేచి చూడాలి.

## రేవంత్ మాటలు వింటే అబద్ధాలు సైతం ఆత్మహత్య చేసుకొంటాయి

ప్రాజెక్టును చేపట్టారని ఎద్దేవా చేశారు. మూసీకి ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ నీళ్లు వస్తున్నాయని రేవంత్ పచ్చి అబద్ధాలు చెప్పారంటూ మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజక్టులో భాగంగానే మల్లన్నసాగర్‌కు నీళ్లు వస్తున్నాయన్నారు హరీష్ రావు. కేసీఆర్ నిర్మించిన మల్లన్నసాగర్ హైదరాబాద్‌కు వరంగా మారిందని స్పష్టం చేశారు. నిజాలు ఒప్పుకుని.. ప్రజలకు క్షమాపణలు చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు. అన్నీ వదిలేసి.. నడి బజారులో నిలబడినట్లుగా ముఖ్యమంత్రి తీరు ఉందంటూ నిప్పులు చెరిగారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజక్టులకు రిబ్బన్లు కట్ చేయటానికి.. జేబులో కత్తెర పెట్టుకుని రేవంత్ రెడ్డి తిరుగుతున్నారంటూ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కుర్చీకి ఉన్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి తగ్గిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాధాకృష్ణన్ ప్రస్థానం సాగిందిలా..!

నవంబర్ 25న, రాధాకృష్ణన్ ఆర్. సుమతిని వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు. జూలై 31, 2025 వరకు మహారాష్ట్ర 24వ గవర్నర్‌గా పనిచేశారు. ఆయన %చీణూ% ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడానికి ముందు వరకు. దీనికి ముందు, ఆయన ఫిబ్రవరి 2023 నుండి జూలై 2024 వరకు జార?ండ్ గవర్నర్‌గా పనిచేశారు. మార్చి-జూలై 2024 మధ్య, ఆయన తెలంగాణ గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు కూడా నిర్వహించారు. రాధాకృష్ణన్ గతంలో జార?ండ్, తెలంగాణ, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా పనిచేశారు. కోయంబత్తూరు నుండి రెండుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు రాధాకృష్ణన్.

తూత్తుకుడిలోని చిదంబరం కాలేజ్ నుంచి బీబీఏ డిగ్రీని పొందారు. 16 సంవత్సరాల వయస్సు లోనే రాధాకృష్ణన్ %=ూా%తో పాటు భారతీయ జనసంఘ్ లాంటి సంస్థలతో ఆయనకు అనుబంధం ఏర్పడింది. రాధాకృష్ణన్ 1974లో భారతీయ జనతా పార్టీ పూర్వీకులైన భారతీయ జనసంఘ్ రాష్ట్ర కమిటీ సభ్యుడయ్యాడు. జనసంఘ్‌లో చేరడానికి ముందు, ఆయన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)లో చేరాడు. 1996లో, రాధాకృష్ణన్ తమిళనాడులోని బీజేపీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆ తర్వాత 1998లో కోయంబత్తూర్ నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999లో రెండోసారి తిరిగి ఎన్నికయ్యారు.తన ఎంపీ పదవీకాలంలో, ఆయన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు. ప్రభుత్వ రంగ సంస్థల కోసం పార్లమెంటరీ కమిటీ (%ూూఖ%లు), ఆర్థికంపై సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా కూడా ఉన్నారు. రాధాకృష్ణన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ కుంభకోణాన్ని దర్యాప్తు చేసే పార్లమెంటరీ ప్రత్యేక కమిటీలో కూడా సభ్యుడుగా ఉన్నారు. 2004 నుండి 2007 వరకు, రాధాకృష్ణన్ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. 93 రోజుల పాటు కొనసాగిన ఆయన, 19 వేల కిలోమీటర్ల 'రథయాత్ర'కు కూడా నాయకత్వం వహించారు. జనంలో ఒక్కడిగా కోయంబత్తూరు వాజ్‌పాయిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. 2004లో %ూ×ూణవీఖ%తో బీజేపీ పొత్తులో ఆయన కీలక పాత్ర పోషించారు. రాధాకృష్ణన్ 2016 నుండి 2020 వరకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని కొచ్చిలోని కాయిర్ బోర్డుకు ఛైర్మన్‌గా నియమితులయ్యారు. నాలుగు సంవత్సరాలు ఆ పదవిలో ఉన్నారు. ఆయన పదవీకాలంలో, భారతదేశం నుండి కాయిర్ ఎగుమతులు ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయి రూ. 2,532 కోట్లకు చేరుకున్నాయి. 2020 నుండి 2022 వరకు ఆయన బీజేపీ కేరళకు అఖిల భారత ఇన్‌చార్జ్‌గా కూడా ఉన్నారు.

## మౌలానా షరీఫ్ దర్గా ఉరుసు ఉత్సవాలలో పాల్గొన్న కంది శ్రవణ్ రెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 9 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపు.3 బస్తి లో షేక్.షానూర్ అధ్వర్యంలో మంగళవారం రాత్రి జరిగిన మౌలానా షరీఫ్ దర్గా ఉరుసు ఉత్సవాలలో మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి , హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ , డివిజన్ ప్రధాన-కార్యదర్శి ధర్మేంద్ర నాయక్(ధర్మా) , డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్ లు పాల్గొన్నారు. కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజన్న , చింతల బాబు, ధర్మరాజు హబ్సిగూడా డివిజన్ సెక్రటరీ సుమన్ నాయక్, అసలం, ఇర్ఫాన్, సాయి కిరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు

## కడవెండి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష







**దేవరుప్పుల ,సెప్టెంబర్ 9( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలోని వానకొండయ్య శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయాన్ని పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి మంగళవారం సందర్శించారు. ఆలయ దర్శనం అనంతరం మండల అధికారులు, ఎండోమెంట్స్ శాఖ అధికారులతో కలిసి ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఇటీవల ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం ?1 కోటి నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ నిధులతో ఆలయ ప్రాంగణం మొత్తం పునరుద్ధరణ చేయడమే కాకుండా కళ్యాణమండపం, స్నానపు గదులు, అన్నదాన సత్రం, భక్తుల కోసం తాగునీటి సదుపాయాలు, పార్కింగ్ స్థలాలు వంటి వసతులను కల్పించాలని నిర్ణయించారు.

సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక ప్రతిరోజూ వందలాది మంది భక్తులు దర్శనానికి వస్తున్నారు. అందువల్ల ఆలయ అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా తక్షణమే ప్రారంభించాలి. నాణ్యతతో కూడిన సదుపాయాలు ఏర్పడితే భక్తులకు మరింత సౌకర్యం కలుగుతుంది అని అధికారులను ఆదేశించారు.

అధికారులు ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనుల ప్రణాళికలను ఎమ్మెల్యే గారికి వివరించారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కృషి వల్ల ఆలయానికి నిధులు మంజూరవడం సంతోషకరం పనులు పూర్తయితే ఆలయం కొత్త కాంతి సంతరించుకొని భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు లభిస్తాయి అని కృతజ్ఞతలు తెలిపారు.

## ఎఫ్ సి ఐ కాలనీ సమస్యలపై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను కలిసిన కాలనీ వాసులు



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మియాపూర్ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.డివిజన్ పరిధిలోని ఎఫ్ సి ఐ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై మంగళవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజ్, రోడ్డు,విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని,మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ ఉప్పలపాటి ఈ సందర్భంగా మాట్లాడుతూ దశల వారీగా మియాపూర్ డివిజన్ ఎమ్మెల్యే గాంధీ సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్ గౌడ్, మియాపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుప్రజ, ఎఫ్సీఐ కాలనీ వాసులు వెంకటేశ్వర్ రావు,హరి కృష్ణ, రాశిల్, రామకృష్ణ, జితేందర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**దేవర్పుల(నమస్తే హైదరాబాద్ ):**తెలంగాణ తొలిపొద్దు కాళోజీ! తెలంగాణ ప్రజల గొడవే తన గొడవగా జీవించిన మహనీయుడు కాళోజీ.ప్రజా కవిగా ఉద్యమకారుడిగా భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ వైతాళికుడు కాళోజీ నారాయణరావు నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా గళమెత్తి తెలంగాణ ప్రజల్లో చైతన్యం రగిల్చిన మహా మనిషి కాళోజీ, పలు భాషల్లో రచనలు చేసి ప్రజల హక్కుల కోసం పోరాడాడు.తెలంగాణ వాడుక భాషలో రచనలను ప్రాచుర్యంలోకి తెచ్చి తెలంగాణ భాష బడి పలుకుల భాష కాదు, పలుకుబడుల భాష అని ఎలుగెత్తి చాటాడు.పుట్టుక నీది చావు నీది నీ బ్రతుకంత దేశానిది అని చాటి చెప్పిన మహనీయులువారి సేవలను గౌరవిస్తూ నాడు కేసీఆర్ గారి ప్రభుత్వం కాళోజీ జయంతిని సెప్టెంబర్ 9 తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించింది, కాళోజీ అవార్డును నెలకొల్పింది. వరంగల్‌లోని వైద్య విశ్వవిద్యాలయానికి కాళోజీ నారాయణరావు పేరు పెట్టడమే కాకుండా హన్మకొండలో కాళోజీ కళాక్షేత్రం నిర్మాణాన్ని చేపట్టింది. కాళోజి ఎంత గొప్పవారు అంటే తన మరణాంతరం కూడా తన శరీరాన్ని కాకతీయ వైద్యశాలకి దానం చేయాలనీ కుటుంబ సభ్యులకి చెప్పి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. కాళోజీ జయంతి సందర్భంగా వారి రచనలను తెలంగాణ యువత



స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని ఆశిస్తూ కాళోజీ కి ఘనంగా నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో తదితరులు. పాల్గొన్నారు.

# మల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంచిపెట్టిన బిఆర్ఎస్ నాయకులు

**ఘట్కేసర్ సెప్టెంబర్ 9 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీలో మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ చామకూర మల్లారెడ్డి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఈ పలుగుల మాధవ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మల్లారెడ్డి ట్రస్ట్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని పేదవారికి వైద్య విద్య పరంగా వారి కుటుంబాలలో వెలుగునిస్తున్నారని ఆయన మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని దేవుడు ఆయనకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు బండారి ఆంజనేయులు, చందుపట్ల వెంకట్ రెడ్డి, కొమ్మిడి అనురాధ, రైతు సహకార సంఘం బ్యాంక్ డైరెక్టర్లు, మాజీ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు. మాజీ సర్పంచులు. మాజీ ఎంపిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ వార్డ్ మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు. తెలంగాణ ఉద్యమకారులు, వైద్య సిబ్బంది, పెద్ద ఎత్తున



పాల్గొన్నారు.

# వామ్ సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో వెస్లీ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ, సిబ్బందికి చీరల పంపిణి

౦- ముఖ్యఅతిథిగా హాజరైన బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్







**ఉప్పల్, సెప్టెంబర్ 9 ( నమస్తే హైదరాబాద్):** వామ్ సీనియర్ సిటిజన్స్ ఫోరం తెలంగాణ స్టేట్ అధ్యక్షులు సింగిరికొండ నరసింహ ఊర బాబురావు పి. వి. రమణయ్య, నేలంటి సత్యనారాయణ, గర్రె రాఘవేంద్రరావు, మంచుకొండ చిన్న బిక్షమయ్య ఆధ్వర్యంలో నాచారంలోని వెస్లీ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు మరియు స్టేషనరీ సామాగ్రి పంపిణీ చేశారు.

వామ్ గ్లోబల్ ప్రెసిడెంట్ టంగుటూరి రామకృష్ణ పంపిన 25 చీరలను పాఠశాలలోని టీచర్లకు, ఆయాలకు అలాగే మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసే సిబ్బందికి 25 మందికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బారాస రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాచారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండల శ్రీరామ్ సత్యనారాయణ, బొగ్గారపు రమేష్, కట్ట బుచ్చన్న గౌడ్, విట్టల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక





**ఉప్పల్, సెప్టెంబర్ 9 ( నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఏఎస్ రావు నగర్ లోని డాక్టర్ ఏఎస్ రావు సెంచరీ భవన్ లో సీనియర్ జర్నలిస్ట్ మెరుగు చంద్రమోహన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీనియర్ పాత్రికేయులు బెలిదె అశోక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏర్పాటుతో పాటు జర్నలిస్టుల సంక్షేమ కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి విస్తృతంగా చర్చించారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమ కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా పి. మల్లేష్ గౌడ్ (నినాదం), ప్రధాన కార్యదర్శిగా కుమార్ (ఆదాబ్ హైదరాబాద్), కోశాధికారిగా కోలా సతీష్ కుమార్ (మెట్రో ఈవినింగ్) ఎన్నికయ్యారు. అదే విధంగా ఉపాధ్యక్షులుగా ఎండి. రియాజ్( సిటీ టైమ్స్), గార్లపాటి శ్రీనివాస్ (ప్రజాతంత్ర), ఎన్. శ్రీనివాస్ రెడ్డి,(ఇండియన్ క్రానికల్) కడారి శ్రీనివాస్,(జయబేరి), కార్యదర్శిగా ప్రశాంత్ కుమార్, (ప్రభ న్యూస్) సంయుక్త కార్యదర్శిగా ముత్యం ముఖేష్ గౌడ్, (నేషనల్ ఎక్స్ ప్రెస్) గాడిపల్లి పరమేశ్వర్ (తెలంగాణ గళం)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్వరలో పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు వెంకట్, కీర్తి శీనువాస్, మెరుగు విష్ణుమోహన్, ఎస్. మోహన్ రెడ్డి, యాట రాజు, కె. సైదులు, ఎం. చిత్తారి, సురేష్ సాగర్, సింగం రాజు, పాండు గౌడ్, వెంకటాపురం రవి, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లాలాగూడ రైల్వే డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం







**హైదరాబాద్, సెప్టెంబర్ 9 ( నమస్తే హైదరాబాద్):** సికింద్రాబాద్ లాలాగూడ రైల్వే డిగ్రీ కళాశాలలో కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా మంగళవారం తెలుగు శాఖ అధ్యాపకురాలు ఉన్న ధనలక్ష్మి నేతృత్వంలో తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. కళాశాల ప్రధానాచార్యులు డా . సుశీల్ తుకారం అంబాద్కర్ మాట్లాడుతూ ఏ భాషలోని వారైనా వారి మాతృ భాషలో సాధికారతను సాధించాలని ప్రసంగించారు. డా. సోఫాన్ కాశీనాథ్ (కామర్స్, మేనేజ్మెంట్ )మాట్లాడుతూ తెలుగు భాష ఒక్కటే గాని, ఆంధ్ర భాష ఉచ్చారణ, తెలంగాణ భాష ఉచ్చారణ వేరుగా ఉంటుంది కానీ భావం ఒక్కటే అని తెలియచేశారు. డా. గణేష్ బంగాలె (కెమిస్ట్రీ విభాగాధిపతి),దేశభాషలందు తెలుగు లెస్స. నేను మహారాష్ట్రలో పుట్టి ఉద్యోగరీత్యా తెలంగాణలో నివాసం ఉంటున్న నాకు తెలుగుభాషపై మక్కువ పెరిగింది అన్నారు . భాష పలకడం, రాయటం సులభతరం అవుతుంది ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుట వలనఅని విద్యార్థులు తెలియజేశారు. కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఈ కార్యక్రమంలో జంషీద్ , రేష్మ , రమాదేవి,చంద్రకళ ,సునీత ,శ్వేతా శ్రీదేవి,డా. సంధ్యా దాస్ కళాశాలలోని తదితరులుపాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మల్లారెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న అబ్బావతిని నరసింహ




**పోచారం, సెప్టెంబర్ 9 (నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ చౌరస్తా వద్ద మాజీమంత్రి మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. నరసింహ మాట్లాడుతూ మల్లారెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని, తన ఆశీస్సులు కార్యకర్తలపై మరియు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, బిఆర్ఎస్ పార్టీ మళ్లీ ప్రభుత్వంలోకి వస్తుందని అని అన్నారు.

# గతంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకుల ఫుల్ బాడీ పదవులన్నీ చెల్లుబాటు కావు



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)**దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న మాట్లాడుతూ, గతంలో 22 తారీకు 8వ నెల 2025 రోజున మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఫుల్ బాడీ ఎన్నుకోవడం జరిగింది. ఆ కమిటీ పదవులన్నీ చెల్లుబాటు కావని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఎప్పుడు ఆదేశాలు ఇస్తే అప్పుడు కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# సాయి వాణి గ్రామర్ స్కూల్లో టీచర్స్ డే




**పోచారం సెప్టెంబర్ 9 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని జోడిమెట్లలోని సాయి వాణి గ్రామస్ స్కూల్లో టీచర్స్ డే అంగరంగ వైభవంగా జరిగింది. ప్రిన్సిపల్ అంజన్ రెడ్డి మాట్లాడుతూ టీచర్స్ డే జరుపుకోవడం అత్యంత ఆనందకరమని, గురువులను స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృతం, గురు మొదటి వ్యక్తి తనని మరవకూడదని అని అన్నారు.

# అంగరంగ వైభవంగా మల్లారెడ్డి జన్మదిన వేడుకలు



**పోచారం సెప్టెంబర్ 9 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని గవర్నమెంట్ హాస్పిటల్లో మల్లారెడ్డి జన్మదిన పురస్కరించుకొని పేషంట్లకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేసిన సామల సందీప్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అబ్బావతిని నరసింహ, రాజిరెడ్డి, కొండల్ రెడ్డి, నవీన్, వివిధ హెూదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు విచ్చేశారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి



**కాజీపేట ,సెప్టెంబర్ 9 (నమస్తే హైదరాబాద్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 63వ డివిజన్ లోని వెజిటేబుల్ మార్కెట్ మటన్ షాప్ వీధిలో సిసి రోడ్డును కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దాదాపుగా డివిజన్లో ఉన్న అన్ని సమస్యలను అడగగానే అభివృద్ధి పనులకు మాకు అండగా తోడుగా ముందుకు నడిపిస్తున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్న కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నదునూరి కుమార్ స్వామి క్రాంతి భరత్ రాజ్ మొహమ్మద్ బిలాల్ నదునూరి తిరుపతి సలీం మహబూబ్ బాషా ఇబ్రహీం సలీం అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తూళ్ల వీరేందర్ గౌడ్ ను ఘనంగా సత్కరించిన హబ్సిగూడ బిజెపి నేత చెల్లోజు ఎల్లా చారి





**ఉప్పల్, సెప్టెంబర్ 9 ( నమస్తే హైదరాబాద్):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తూళ్ళ వీరేందర్ గౌడ్ ని హబ్సిగూడ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి మంగళవారం నాంపల్లి లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎల్లా చారి మాట్లాడుతూ బిజెపి అధిష్టాన వర్గం బీసీలకు పెద్దపీట వేసిందని అభిప్రాయపడ్డారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తూళ్ల వీరేందర్ గౌడ్ పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఎల్లా చారి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బొమ్మగోని రఘుపతి గౌడ్, జిల్లెల రవీందర్ రెడ్డి ,బానోత్ రమేష్ నాయక్, జి. హరిబాబు,అల్లాడి నిరంజన్,తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ కోచింగ్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

బోయినపల్లి, సెప్టెంబరు 9 : ఆన్‌లైన్ కోచింగ్ తరగతులను సద్వినియోగ పరుచుకోవాలని కలెక్టర్ సందీప్ కు మార్ ఝా అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్‌లైన్ తరగతులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమా ర్ ఝా మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు పోటీ పరీక్షల రాసేందుకు ఆన్‌లైన్ తరగతుల ద్వారా మంచి శిక్షణ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆన్‌లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన టీచర్లతో పిల్లలకు బోధన జరుగుతోందని, ఢిల్లీలో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని సిరిసిల్ల జిల్లాలోని పిల్లలకు కూడా అందిస్తున్నామన్నారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతు లు 3సంవత్సరాలు చాలా కీలకమన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. మాడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఫ్యాన్లు లేవని తెలుపగా వెంటనే 50 ఫ్యాన్లు మంజూరుచేయాలని అధికారులకు ఆదే శాలు జారీచేశారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడు తూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్యరంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకు నిరంతరం కృషి చేస్తూ పెద్దఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్‌లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరువ చూపారన్నారు. మోడల్ స్కూల్లో విద్యార్థులకు కల్పించి న సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని భవిష్యత్తులో ఉన్న త స్థానాలకు ఎదగాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. అనంత రం పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మండ ల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీ లో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం





**ఉప్పల్, సెప్టెంబర్ 9 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్‌లోని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలేజీ ప్రిన్సిపాల్ జయంతి రెడ్డి అధ్యక్షత వహించారు.ప్రారంభంలో విద్యార్థులు ప్రార్థనాగీతం ఆలపించగా, దీపప్రజ్వలన అనంతరం కాళోజి నారాయణరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. తెలుగు అధ్యాపకురాలు నీలిమ ప్రసంగించి, కాళోజి చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ భాషా, సాహిత్య, సాంస్కృతిక రంగాలలో ఆయన కృషి విశేషమని వివరించారు.

విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకుల మనసులను అలరించాయి. మొత్తం కార్యక్రమం ఆసక్తికరంగా సాగి, తెలంగాణ భాష పట్ల గౌరవాన్ని, అభిమానాన్ని మరింత పెంచింది.

## విద్యుత్ అమరుల పోరాట ఫలితమే ఉచిత వెలుగులు.

### విద్యుత్తు అమరవీరుడు రామకృష్ణకు కొవ్వొత్తులతో నివాళులు


### ఉప్పల్ రింగ్ రోడ్డులో రజక వృత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో



**ఉప్పల్, సెప్టెంబర్ 9 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి జ్యోతి ఉపేందర్ అధ్యక్షతన విద్యుత్ అమర పోరాట వీరులకు కొవ్వొత్తులతో సోమవారం రాత్రి నివాళులర్పించారు.విద్యుత్ అమరవీరుడు రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ సత్తెనపల్లి రామకృష్ణ 25వ వర్ధంతి సందర్భంగా ఉప్పల్ రింగ్ రోడ్ వద్ద కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. విద్యుత్తు అమరవీరుల ప్రాణ త్యాగమే పేదలకు ఉచిత విద్యుత్ వెలుగులు వచ్చాయని వక్తలు కొనియాడారు. వీరుల పోరాటస్ఫూర్తితో నేటికీ పాలకులు విద్యుత్ చార్జీలు పెంచలేదని అనేక తరగతులకు పథకాలు అందడం జరిగిందని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ఉచిత విద్యుత్ పథకాలన్నింటికీ సబ్సిడీ బకాయిలు వెంటనే మంజూరు చేసి విడుదల చేయాలని రజక వృత్తిదారులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య, సిఐటియు ఉప్పల్ జోన్ నాయకులు జె. వెంకన్న , రజక వృత్తిదారుల సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు చౌదారం సుభద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు సట్ట రవి, జిల్లా కమిటీ సభ్యులు పి సారయ్య, జ్యోతి, దుర్గయ్య, గోరుకంటి నరేందర్, లక్ష్మి ,సంగీత, బుచ్చమ్మ, ఆమనగంటి సదానందం, ఎన్ రమేష్ ,ఏ స్వామి ,చిట్యాల ప్రవీణ్, చిట్యాల గణేష్, ఆర్ లక్ష్మి, పి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నగర్ కాలనీ లోని సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్

### - మాట ఇచ్చా ..మాట నిలబెట్టుకున్న:కార్పొరేటర్ బన్నాల





ఉప్పల్, సెప్టెంబర్ 9 ( నమస్తే హైదరాబాద్): చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మంగళవారం జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి శ్రీనగర్ కాలనీలో సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ ఉండాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, కాలనీలో ఉండే ప్రజలకు సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి డి. ఈ. వినీల్ గౌడ్,ఏ.ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్, శ్యామ్, బీరప్ప గడ్డ బాలు, బంటి గౌడ్, శ్రీనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కొండయ్య, ఓం ప్రకాష్ ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.వి.నగర్ కాలనీలో పర్యటించిన అధికారులు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్






**ఉప్పల్, సెప్టెంబర్ 9 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ 5వ డివిజన్ పరిధిలోని ఎస్ వి. నగర్ కాలనీ లో మంగళవారం మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీలో డ్రైనేజీ, రోడ్లు అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని కప్పర సాయికిరణ్ గౌడ్ దృష్టికి కాలనీ అధ్యక్షులు రవి చారి, కాలనీవాసులు తీసుకువచ్చారు. కాలనీలో పర్యటించిన అధికారులు ఎక్కడెక్కడ కొత్త డ్రైనేజీ పనులు చేపట్టాలని పరిశీలించారు. నూతన డ్రైనేజీ పైప్లైన్ వేసి సమస్యను పరిష్కరించాలని కప్పర సాయికిరణ్ గౌడ్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యను ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జలమండలి ఏ ఈ సిరాజ్, జిహెచ్ఎంసి భిక్షపతి లతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీమంత్రి మల్లారెడ్డి







**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్)** :మాజీ మంత్రివర్యులు మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి “కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని రాష్ట్ర ప్రజల సుఖసంతోషాల కోసం ప్రత్యేక పూజలు చేశారు. వారితో పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, పీర్జాదిగూడ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, బోడుప్పల్ ప్రధాన కార్యదర్శి మీసాలకృష్ణ, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, ఘట్కేసర్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, తదితరులు తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రత్యేక దర్శనం చేసుకొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# కదిరి లో అన్నదాత కోసం నడుంబిగించిన వైస్సార్సీపీ..

## వినతి పత్రం అందజేయడం జరిగింది



**నమస్తే హైదరాబాద్)** కదిరి నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయ కర్త బియస్. మక్బుల్ ఆధ్వర్యంలో ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు

రైతన్నకు అండగా వైయస్సార్ సీపీ ర్యాలీ ,పార్టీ ఆఫీస్ నుండి %=ఞా% కార్యాలయం వరకు ర్యాలీ గా వెళ్లి, %=ఞా% కి వినతిపత్రం అందించి,రైతులను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు రెడ్డెప్ప.రమేష్ రెడ్డి ,మాజి ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా , రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాస రెడ్డి , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లింగాల లోకేశ్వరెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణీత్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు బాబ్జాన్ గారు, 6 మండలాల అధ్యక్షులు, మణినాయక్ , మొండెం రవి కుమార్ రెడ్డి , మబ్బు అశోక్ రెడ్డి , గజ్జల రవీందర్ రెడ్డి , రంగా రెడ్డి , ఫయాజ్ బాషా , ఎంపీపీ అమర , కొక్కంటి శ్రీనివాస్ నాయుడు ,వివిధ మండలాల నాయకులు, రైతులు, వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# పలు అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ మేయర్ అమర్ సింగ్





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19 వ డివిజన్ మరియు 4వ డివిజన్ లోజరుగుతున్న బటర్ఫ్లై పార్క్ మరియు జంక్షన్ పలు అభివృద్ధి పనులను కమిషనర్ త్రిలేశ్వరరావు మరియు మున్సిపల్ సిబ్బందితో కలిసి మాజీ మేయర్ అమర్ సింగ్ మంగళవారంసందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,సీనియర్ నాయకులు బోడిగే కృష్ణ,యాసారం మహేష్, అలువాల దేవేందర్ గౌడ్, తావిటి ప్రశాంత్, పీర్జాదిగూడ నగరపాలక సంస్థ అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



ఈరోజు సత్తెనపల్లి పట్టణంలోని 22వ వార్డు నందు వార్డు అధ్యక్షులు సూచన మేరకు వార్డులో మృతి చెందిన గుండెగా బాలస్వామి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వార్డు ప్రెసిడెంట్ మట్టి ఖర్చుల నిమిత్తం దరువూరి నాగేశ్వరావు గారి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో సత్తెనపల్లి నియోజకవర్గ పొలిటికల్ మేనేజర్ శ్రీ దరువూరి నాగేశ్వరావు గారు సత్తెనపల్లి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి నూర్ భాషా జానీ బాబు గారు పట్టణ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మారెళ్ళ రామాంజనేయులు గారు మరియు మల్లాల నరసయ్య వార్డు ప్రెసిడెంట్ పులిపాటి సైదయ్య సెక్రటరీ రంగిశెట్టి భాస్కర్ వైస్ ప్రెసిడెంట్ శృంగారపు వీరాంజనేయులు పులిబండ్ల వెంకటనారాయణ ఓగిపోయిన నీలేంద్ర వాసి ప్రకాష్ రావు వైస్ సెక్రటరీ వంగర వెంకటేశ్వర్లు చింత గింజల శ్రీనివాసరావు పాల్గొన్నారు

# పేద ప్రజల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

**బాధిత కుటుంబానికి రూ.5,00,000/-ల ఎల్ ఓ సీ కాపీనీ**
**నేడు వారి కుటుంబసభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు..**
**ఆపధకాలంలోఅండగా నిలిచిన ఎమ్మెల్యేనాగరాజు కు కృతజ్ఞతలు**
**తెలిపిన మాచర్ల నిహార్ష్ కుటుంబ సభ్యులు..**

**(నమస్తే హైదరాబాద్):** హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నేడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని చింతగట్టు గ్రామానికి చెందిన మాచర్ల నిహార్ష్ రక్త కణాల సమస్య (ఫ్యాక్టర్ - 13 డెఫిషియన్సీ) సమస్య తో బాధపడుతున్న క్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.5,00,000 (ఐదు లక్షల రూపాయలు) ఎల్ఓసి కాపీ నీ వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రి లో చికిత్స కోసం వారి తండ్రి మాచర్ల భాస్కర్ కు అందజేశారు....

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు...

నా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికి విజ్ఞప్తి లక్షల రూపాయలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రిల దోపిడికి గురై అప్పుల పాలు కావద్దని విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వ నిమ్స్ హాస్పిటల్ వెళ్లి నేను ఇచ్చే ఎల్వోసీ ద్వారా ఉచిత చికిత్స పొందాలనీ



ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు...
ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాచర్లభాస్కర్ - దేవి ఎమ్మెల్యే నాగరాజు కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు.....
ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు బర్ల సతీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు....

# సూపర్ సిక్స్ సూపర్ హిట్



కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కొమ్మాలపాటి :
చలో అనంతపురం రండి తరలిరండి
డాక్టర్ కొమ్మాలపాటి. శ్రీధర్, అధ్యక్షులు, టీడీపీ, పల్నాడు జిల్లా
ఐదేళ్లలో రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసిన జగన్ మోహన్ రెడ్డి విధ్వంసాన్ని ప్రజల విశ్వాసంతో నెగ్గిన కూటమి ప్రభుత్వం పాలన గాడిన పెట్టింది
రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతూ సంక్షేమ ఫలాలను అందిస్తూ ప్రజా పాలన అందిస్తుంది కూటమి
15 నెలల కూటమి పాలనలో సుమారు 45 వేల కోట్ల పింఛన్లు పంపిణీ , దేశంలోనే 4000 పింఛను ఇస్తున్న ప్రభుత్వం
కూటమి
మహిళలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ఇప్పటికి 2.30 కోట్ల ఉచిత సిలిండర్ల పంపిణీ
రాష్ట్ర వ్యాప్తంగా 207అన్నా క్యాంటీన్లు పునః ప్రారంభించి పేదలకి 5రూపాయలకే భోజనం అందిస్తుంది కూటమి
ఆర్థిక భారం, ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ఇప్పటికే మహిళకు రాష్ట్రమంతా ఉచిత ప్రయాణం, రైతులకు పెట్టుబడి సాయం,కుటుంబంలో పిల్లలందరికీ తల్లికి వందనం అమలు చేస్తూ ప్రజల హామీలను నెరవేర్చడమే ప్రధాన బాధ్యతగా కూటమి అడుగులు . 10.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆహ్వానం పలికి 9.00లక్షల ఉద్యోగాల కల్పనకు వేగంగా అడుగులు వేస్తున్న మంచి ప్రభుత్వంముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఐటీ విద్య శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ఆధ్వర్యంలో రేపు అనంతపురంలో జరగనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలి వచ్చి కూటమి పారదర్శక పాలనకు , సంక్షేమం ,అభివృద్దిలకు మద్దతు పలకాలని కోరుతున్నాను

# గ్రోమోర్ కొక్కంటి క్రాస్ నందు యూరియా పంపిణి

**(నమస్తే హైదరాబాద్):** పంట వేసిన రైతులందరికి యూరియా కొరత లేకుండా అందించే దిశా గా గ్రోమోర్ నందు రైతులకు యూరియా పంపిణి ప్రారంభించడం జరిగింది. తనకల్లు తహసీల్దార్ షాబుద్దీన్ ఆదేశాల మేరకు యూరియా పంపిణి సజావుగా జరిగింది,. ఈ కార్యక్రమం లో ఏవో భారతి మాట్లాడుతూ, యూరియా ఎక్కువ వాడడం వలన భూసార%శీ% క్రమంగా తగ్గిపోతుంది కాబట్టి రైతులు అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడుకోవాలని తెలిపారు. యూరియా అధిక మొత్తదులో వాడితే మొక్కల్లో చీడపేదలు అధికం అవుతాయి. యూరియా బదులు నానో యూరియా వాడకం వలన కలిగే ప్రయోజనాలు ఏమంటే ఎకరాకు 500 ఎం ఎల్ బాటిల్ సరిపోతుంది. రవాణా ఖర్చు ఉండదు, 80 శాతం నాత్రజని పంటకు అందుతుంది.ఇది స్ప్రే చేయడ%శీ% వలన పంట యొక్క అన్ని భాగలకి అందుతుంది కాబట్టి రూతులు ఎన్ ఏ ఎన్ ఓ .యూరియా వాడవలసింది గా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతులు శివన్న, రమణ, ఏ ఈ ఓ కవిత, గ్రోమోర్ సిబ్బంది రోశంత్, పోలీస్ శాఖ వారు



# కొక్కంటి వద్ద ఆటో బోల్తా ఇద్దరు మృతి నలుగురికి గాయాలు

## క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రికి చేర్చిన వందేమాతరం టీం ఉచిత అంబులెన్స్




**నమస్తే హైదరాబాద్ :** కడప జిల్లా చక్రాయపేట మండలంలోని కొండప్పగారిపల్లి, ఆంజనేయపురం మరియు బురుజుపల్లి గ్రామాలకు చెందిన వ్యవసాయ కూలీలు మంగళవారం ఉదయం తనకల్లు మండల అగ్రహారంపల్లికి టమోటా తోటలో కూలి



పని చేయడానికి వచ్చినారు. పని ముగించుకొని తిరుగు ప్రయాణంలో కొక్కంటి దాటిన తర్వాత ఆటో డ్రైవర్ అజాగ్రత్తగా నడపటం వలన ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు ప్రయాణికులు మృతిచెందగా, 4 గురికి చిన్నపాటి గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని వెంటనే తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి వందేమాతరం టీమ్ ఉచిత అంబులెన్సు లో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిధిలో ఏ ఒక్కరికి ఏ సమస్య వచ్చినా క్షణాల్లో చేరుకుంటున్న వందేమాతరం ఉచిత అంబులెన్స్ వారిని ప్రజలు మెచ్చుకుంటున్నారు

మండల పరిధిలోనే కాక ఎక్కడ ప్రమాదాలు జరిగిన, క్షణములో అక్కడికి చేరుకొని ప్రజల ప్రణాలను కాపడుతున్న వందేమాతరం టీం సభ్యులకు శతకోటి వందనాలు అంటూ మండల ప్రజలు ప్రశంస గుప్పిస్తు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అన్నదానం పరబ్రహ్మ స్వరూపం మాగులూరి భాను ప్రకాష్



**నమస్తే హైదరాబాద్ :.**ఆస్తులు ఎన్ని సంపాదించిన జానడు పొట్ట నిండేది నాలుగు మెతుకులు తింటేనేనని , అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఎన్నారై భాను ప్రకాష్ అన్నారు ఎప్పటిలాగే ప్రతి నెల మాగులూరి ఫౌండేషన్ ద్వారా సత్తెనపల్లి మండలం ఫణిదం పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు పెదకూరపాడు గ్రామాలలో ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షల నిమిత్తం హాజరైనటువంటి గర్భిణీ స్త్రీలకు ఉచిత పోషక ఆహారం మాగులూరి ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ అధినేత ఎన్నారై మాగులూరి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది వైద్య అధికారులు పాల్గొని గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆహారం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు

# చీరాలలో అన్నదాత పోరు...!



**నమస్తే హైదరాబాద్ :.**రాష్ట్ర వైయస్సార్ పార్టీ పిలుపు మేరకు వైసీపీ సమన్వయకర్త కరణం వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి మెరుగు నాగార్జున నేతృత్వంలో కార్యకర్తలు ఆర్డీవో కార్యాలయానికి వెళుతుండగా పోలీసులు అడ్డగించారు. పర్మిషన్ లేదని తెలియజేశారు. దీంతో కార్యాలయం కింద ఆర్డీవో చంద్రశేఖర్ కు వైసిపి నేతలు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాలనలో ఒక్క బస్తా యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అసలే యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుంటే మరొకవైపు ఉన్న అరవకొరవ యురియాను బ్లాక్లో తరలిస్తున్నారని కరణం వెంకటేష్ ఆరోపించారు. రైతన్నలకు తమ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటాడని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాత పోరుబాట కార్యక్రమంలో నంబూరు శంకర్రావు

**నమస్తే హైదరాబాద్ :** రైతన్నలకు అండగా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు చేపట్టడం జరిగిందని పెదకూరపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు నంబూరి శంకర్రావు మంగళవారం అన్నారు ఈ సందర్భంగా ఆయన సత్తనపల్లి ఆర్డీవో ఆఫీస్ వద్ద నిర్వహించిన అన్నదాత పోరుబాట కార్యక్రమంలో పాల్గొన్నారు శంకర్రావు మాట్లాడుతూ అడుగడుగునా అన్నదాత పోరుకు అడ్డంకులు పెట్టిన కూటమి సర్కార్ ఎన్ని అంక్షలు పెట్టిన రైతులు, కార్యకర్తలు, నాయకులు అభిమానులు ఆగలేదన్నారురైతుల కోసం, రైతు సంక్షేమం కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు చేపట్టిన అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం అయ్యిందని చెప్పారు రైతన్నకు బాసటగా.. యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని, బ్లాక్ మార్కెట్ ను నియంత్రించి, ఎరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఆయనతోపాటు సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుదీర్ భార్గవ్ రెడ్డి , పెదకూరపాడు నియోజకవర్గం పరిశీలకులు, ఏనుముల మురళిధర్ రెడ్డి పాల్గొన్నారు

# సెప్టెంబర్ 1వ తేదీ నుండి 30 వరకు యాక్ట్ అమల్లో ఉంది








**నమస్తే హైదరాబాద్ :.** గిద్దలూరు రూరల్ పరిధిలోని కొమరోలు మండలం,రాచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉందని రూరల్ సీఐ రామకోటయ్య ,మరియు ఎస్ఐ లు నాగరాజు, కోటేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఈ నేపథ్యంలో బహిరంగ సభలు నిర్వహించడం, నిరసనలు , ర్యాలీలు, నిర్వహించడం చట్టరీత్యా నేరం అని అధికారులు హెచ్చరించారు ప్రజలు నిరసన కార్యక్రమం, ర్యాలీలు నిర్వహించే ముందు తప్పనిసరిగా అధికారుల నుండి అనుమతులు పొందాలని సూచించారు...

# కొరిశపాడు పశువుల వైద్యశాల తనిఖీ



**నమస్తే హైదరాబాద్ :**పశువుల వైద్యశాలను మంగళవారం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణుగోపాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాల నందు రికార్డులను తనిఖీ చేసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్ రాంబాబు పనితీరును మెచ్చుకొని ఆయన ప్రశంసించారు. అనంతరం రైతులకు అందిస్తున్న సేవలను గురించి డాక్టర్ రాంబాబు వేణుగోపాల్ కు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా హాస్పిటల్ లో పర్యవేక్షించడం జరిగిందని అన్నారు. పమిడిపాడు నూతన హాస్పటల్ కు ప్రతిపాదనలు పంపుతామని ఆయన తెలియజేశారు. చందలూరు కొరిశపాడు హాస్పిటల్స్ మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.






**నమస్తే హైదరాబాద్ :** పి సాంబశివయ్య ఎస్సై పెద్దారవిడు మార్కాపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో మార్కాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ , ఆర్డర్ మేరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నది. కావున సబ్ డివిజన్ పరిధిలో మార్కాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అనుమతులు లేకుండా ఎలాంటి సభలు గానీ ,సమావేశాలు కానీ, ర్యాలీలు కానీ చేయరాదు. రేపు తేదీ.09.09.2025 మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి గౌరవ మార్కాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ , ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు అట్లు ఉల్లంఘించి ఎవరైనా ర్యాలీలు కానీ, సమావేశాలు సభలు గానీ పెద్దారవీడు పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ఎడల సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్ నిబంధనలను ఉల్లంఘించిన వారిగా భావించి వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేయబడును. కావున చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడకుండా వ్యవహరించాలని తెలియజేయడం జరుగుతుంది..

# మార్కాపురం పట్టణ, ఎస్సై సైదా బాబు




**నమస్తే హైదరాబాద్ :** మార్కాపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో మార్కాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ గారు ఆర్డర్ మేరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నది. కావున సబ్ డివిజన్ పరిధిలో మార్కాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అనుమతులు లేకుండా ఎలాంటి సభలు గానీ ,సమావేశాలు కానీ, ర్యాలీలు కానీ చేయరాదు. రేపు అనగా తేదీ.09.09.2025 మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి గౌరవ మార్కాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ గారు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు అట్లు ఉల్లంఘించి ఎవరైనా ర్యాలీలు కానీ, సమావేశాలు సభలు గానీ మార్కాపురం పట్టణ పరిధిలో నిర్వహించరాదని,సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్ నిబంధనలను ఉల్లంఘించిన వారిగా భావించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,కావున చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడకుండా వ్యవహరించాలని తెలిపారు....

# బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్!



**నమస్తే హైదరాబాద్ :** సూర్యలంక బీచ్ నందు ఈనెల 11వ తేదీ నుంచి బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాలు జరగనున్న సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రానున్న నేపథ్యంలో మంగళవారం పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ వెంకట మురళి, ఎస్పీ తుషార్ డు డి, ఎమ్మెల్యే నరేంద్ర వర్మలు పరిశీలించారు. ఫెస్టివల్ కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకుంటున్న చర్యలను గురించి వారు అధికారులను అడిగి తెలుసుకున్నారు. బీచ్ ఫెస్టివల్ ను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ వెంకట మురళి సూచించారు.

# సిడిపిఓ గా బాధ్యతలు స్వీకరణ!



**నమస్తే హైదరాబాద్ :** అంగన్వాడి కార్యాలయం నందు సిడిపిఓగా ఎలిజిబెత్ రాణి మంగళవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. మొన్నటి వరకు పనిచేసిన కృష్ణకుమారి రిటైర్మెంట్ కావటంతో ఎలిజిబెత్ రాణి నెల్లూరు నుంచి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన సెక్టార్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలిస్తానని పేర్కొన్నారు.

# అడిగొప్పుల గ్రామం నందు ఆర్ఎస్ కె లెవెల్ యూరియా అవుట్ రీచ్ ప్రోగ్రాం





**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా,దుర్గి మండలం అడిగొప్పల గ్రామంలో మండల వ్యయసాయ అధికారి మాట్లాడుతూ మనకు కావాల్సిన యూరియా సరిపడ వున్నది రైతులు ఎవరు కూడా కంగారు పడవద్దు అని తెలియజేసారు.ఒక బ్యాగ్ యూరియా తయారు చేయూటకు 2250 రూపాయలు ఖర్చు అవుతుంది ఇందులో 2000 రూపాయలు సబ్సిడీ ని కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది ప్రతి ఏటా లక్ష ముప్పై వేల కోట్ల రూపాయల సబ్సిడీ ని కేంద్ర ఎరువుల పై ఖర్చు పెడుతుంది.కావున రైతులందరు కూడా అవసరమైన మేరకు ఎరువులను పంటల పై ఉపయోగించుకోవలెను. యూరియా అధికంగా వాడటం వల్ల మొక్కల పెరుగుడం వలన చీడ పీడలను ఆశిస్తున్నాను వీటి నివారణకు పురుగు మందులు పిచికారీ చేయడం వలన పురుగు మందుల అవశేషాలు అధికంగా ఉండటం వలన అంతరాష్ట్రీయ మార్కెట్ లో పెస్టిసైడి ఇండెక్స్ లో ఉండటం వలన రిజెక్ట్ అవుతున్నాయి.వివిధ ఆహారాల్లో కూడా పురుగు మందుల అవశేషాలు ఎక్కువగా వుంటున్నాయి కావున రైతు సోదరులు అందరు కూడా యూరియాను తక్కువగా వినియోగించాలని కోరడమైనది.యూరియా మరియు డి.ఎ.పి లలో వాడే ఫిల్లర్ మెటీరియల్ ఇసుక,డోలోమీట్ మరియు ఇతర పదార్ధాలు నేల యొక్క సహజహాత్వం పాడు చేస్తున్నాయి కావున లిక్విడ్ ఫర్టిలైజర్ వాడమని తెలియజేయడం అయినది.అలాగే రైతులందరు కూడా వరి లొ 2/3 డోసులలో నానో యూరియా స్ప్రెయింగ్ పిచికారీ చేయమని తెలియజేసారు.రైతులందరు కూడా యూరియా ని తగ్గించి నానో యూరియాను పిచికారీ చేయమని తెలియజేసారు.ఈ కార్యక్రమం నందు దుర్గి ఎంపీడీవో,యం ఏ ఓ,గ్రామ ఆర్ ఎస్ కె ఇంచార్జిలు,గ్రామ రైతులు అధికార్లు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీని పర్యవేక్షించిన ఎస్సై

**నమస్తే హైదరాబాద్ :** గ్రోమోర్ సెంటర్ నందు మంగళవారం ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని ఎస్సై ఖాదర్ భాషా పర్యవేక్షించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పంపిణీ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ఆయన దగ్గరుండి పర్యవేక్షణ చేశారు. రైతులు ఎవరు ఆందోళన పడవద్దని అందరికీ సరిపడా యూరియా ఉన్నట్లు ఎస్సై ఖాదర్ భాషా సూచించారు. రైతులు సమన్వయం పాటిస్తే ప్రతి ఒక్కరికి యూరియా అందుతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఎస్సై పనితీరు పట్ల పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు.




# రాష్ట్రంలో యూరియా కొరత అంటూ వైసీపీ డ్రామా రాజకీయాలు మానుకోవాలి కొమ్మాలపాటి శ్రీధర్

**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ రాష్ట్రంలో యూరియా కొరత ఉందని వైసిపి నాయకులు సరికొత్త నాటకానికి తీశారు అన్నారు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ వైసిపి రాష్ట్రంలో యూరియా కొరత ఉందని తప్పుడు ప్రచారాలు డ్రామా రాజకీయాలు మానుకోవాలని అన్నారు ఇందులో భాగంగా సెప్టెంబర్ 9 వ తేదీన రైతు పోరు పేరిట సరికొత్త డ్రామా కి రంగం సిద్ధం చేసిందని తెలిపారు

రాష్ట్రంలో యూరియా కొరత ఉన్నదని ఏ రైతు చెప్పనప్పటికీ కూడా వైసిపి నాయకులు కేవలం రైతులని రెచ్చగొట్టడానికి, తన పేటీఎం బ్యాచ్ తో తప్పుడు పోస్టులు, మరియు ప్రచారం చేస్తుందని

అనంతపురంలో ఈ నెల 10వ తేదీన సూపర్ సిక్స్- సూపర్ హిట్ కార్యక్రమానికి ప్రజలనుండి వస్తున్న స్పందనను చూసి జాడుసుకొని రైతుల పేరుతో సరికొత్త నాటకానికి తెర తీస్తుందని అన్నారు వైసీపీ కార్యకర్తలే ఖాళీ పురుగుల మందుల డబ్బాలో మద్యం పోసుకుని తాగి రైతులు ఆత్మహత్యాయత్నం చేస్తున్నట్టు పెద్ద ఎత్తున వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని ఈ విషయాన్ని రైతులు ప్రజలు బాగానే గమనిస్తున్నారని చెప్పారు గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుల్ని కనీసం పట్టించుకోని, రైతును దగా చేసిన జగన్మోహన్ రెడ్డి ఈరోజు రైతుల పక్షాన మసలి కన్నీరు కారటం ఎంతవరకు న్యాయమని ప్రజలే తెలపాలని అన్నారు బంగారు పాల్యంలో మామిడి రైతుల పరామర్శ పేరుతో మామిడికాయల్ని రోడ్డుపై పోసి ట్రాక్టర్లో తొక్కించినటువంటి పెద్దమనిషి ఈరోజు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు రాష్ట్రంలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి అదనంగా, కేంద్రం నుండి యూరియా, డిఏపి, కాంప్లెక్స్ తీసుకొచ్చి నిల్వ ఉంచి ప్రతి రైతుకి అందిస్తుంటే... ఈ లెక్కలు తెలియని జగన్మోహన్ రెడ్డి పిచ్చివాగుడు వాగుతున్నాడని చెప్పారు



యూరియా కొరత పైన గానీ, ఉల్లి రైతుల గిట్టుబాటు ధర గురించి గాని ,చర్చించే దమ్ముంటే జగన్ అసెంబ్లీకి రావాలని తెలుగుదేశం పార్టీ నాయకులు సవాలు విసురుతున్నారని అసెంబ్లీకి వచ్చి మాట్లాడే దమ్ము లేదు గాని మీడియా ముందు తమ పేటియం మీడియా ముందు గొంతు చింపుకుని అరవడం వల్ల వచ్చే లాభమేమీ లేదని... రైతులు జగన్ ను, వైసీపీ నీ నమ్మే పరిస్థితి లేదని కొమ్మలపాటి అన్నారు.

# మార్కాపురం వద్దు...ప్రకాశం ముద్దు!



**నమస్తే హైదరాబాద్ :**మండలాన్ని ప్రకాశం జిల్లాలోనే ఉంచాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అసంఘటిత కార్మికుల ఉద్యోగుల చైర్మన్, దర్శి నియోజకవర్గ సమన్వయకర్త కైపు వెంకట కృష్ణారెడ్డి మంగళవారం ఎమ్మార్వో లక్ష్మీనారాయణకు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ప్రాంత ప్రజలు మార్కాపురానికి వెళ్లాలంటే సుమారు 100 కిలోమీటర్లు వెళ్లాలని అన్నారు. ఇది సామాన్య ప్రజలకు సాధ్యమా అని వెంకట కృష్ణారెడ్డి ప్రశ్నించారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మార్కాపురం వద్దు.. ప్రకాశం ముద్దు అనే నినాదంతో సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని ఆయన చెప్పారు. కావున ఈ కార్యక్రమంలో ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని వెంకటకృష్ణారెడ్డి కోరారు.

# సూపర్ సిక్స్ సభ లక్షలాది ప్రజలతో సూపర్ హిట్

- -15 నెలల్లోనే ఇచ్చిన మాట నిలబెట్టిన సీఎం
- -అనంతపురంలో సభ నిర్వహణకు భారీ ఏర్పాట్లు
- -సంక్షేమ సారధి ముఖ్యమంత్రి చంద్రబాబు
- -విధ్వంసానికి కేరాఫ్ జగన్మోహన్ రెడ్డి
- -ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**నమస్తే హైదరాబాద్ :**సూపర్ సిక్స్ బిసూపర్ హిట్ విజయోత్సవ సభ అనంతపురం గడ్డపై లక్షలాది మంది ప్రజలతో సూపర్ హిట్ అవుతుందని రాప్తాడు కోఆర్డినేటర్ ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ నిర్వహణలో భాగంగా సభను విజయవంతానికి తాడిపత్రి నియోజకవర్గ శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి నివాసంలో శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ఆరిమిల్లి రాధా కృష్ణ , అమర్నాథ్ రెడ్డి తో , మాజీ మంత్రి పరిటాల సునీత క్యాంప్ కార్యాలయం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర క్యాంప్ కార్యాలయంలో వేరువేరుగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు ప్రజలు లక్షలాదిగా స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమయ్యారన్నారు. అనంతపురం గడ్డపై నిర్వహించే సభ చరిత్ర సృష్టిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.రాప్తాడు నియోజకవర్గం నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు మోగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. పదవ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు సూపర్ సిక్స్- సూపర్ సక్సెస్ సభ ప్రారంభమవుతుందని సభకు వచ్చే ప్రజలకు మంచినీరు భోజనం వసతి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సభకు వచ్చే అన్ని ప్రాంతాలలో భోజనం మంచినీటితోపాటు భారీ బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. అరాచకం, విధ్వంసానికి కేరాఫ్ అడ్రస్..జగన్ అయితే అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే ఇచ్చిన హామీలతో పాటు అనేక పథకాలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని దేనిని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభతో నైనా వైసిపికి కనువిప్పు కలుగుతుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఆటలు పోటీలలో గెలుపు విద్యార్థులకు బహుమతులు అందజేసిన సీఐ నాగరాజు

**ఉచిత ట్యూషన్ సెంటర్ లు పేద విద్యార్థులకు ఉపయోగకరం మారెళ్ళసుబ్బారావు.**

**నమస్తే హైదరాబాద్ :**,గద్దలగుంటలోని కమిటీ హాల్ ప్రాంగణంలో దామచర్ల జనార్ధన్ సారథ్యంలో టిడిపి 30 డివిజన్ అధ్యక్షుడు నత్తల కనకారావు ఆధ్వర్యంలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు అనుభవజ్ఞులైన అధ్యాపకులుచే ఉచిత ట్యూషన్ లో చదువుకుంటున్న చిన్న పిల్లలకు వన్ టౌన్ సి.ఐ వై.నాగరాజు చేతుల మీదుగా టీచర్స్ డే సందర్భంగా వ్యాసరచన పోటీలు మ్యూజికల్ చైర్స్ లెమన్ ఆటల లో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం సీ.ఐ వై.నాగరాజు మాట్లాడుతూ గద్దలగుంట కమ్యూనిటీ హాల్లో బీ.ఈ.డీ చదువుకున్న టీచర్లను ఏర్పాటు చేసి చిన్నపిల్లలకు ఉచిత విద్య ను అందిస్తున్న కనకారావు ను ఆదర్శంగా తీసుకుని విద్యను అందించడంలో ప్రతి ఒక్కరు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి విద్యార్థులకు అనుభవం గల ఉపాధ్యాయులచే ప్రతిరోజు సాయంత్రం రెండు గంటలు విద్యార్థులకు ట్యూషన్ సెంటర్ ఏర్పాటు చదివించడం అభినందనీయం అని చిన్నారులకు రోజు అల్పాహారం అందిస్తూ చదువుతోపాటు ఆటలు ఆడిస్తూ మంచి పౌరులుగా తీర్చిదిద్ది తున్నారు అని తెలిపారు . ఈ కార్యక్రమంలో దాయినేని ధర్మ. హర్ష, నత్తల శ్రీనివాసరావు దారా అంకబాబు. కిరణ్ నాతానీయెల్. ఏడుకొండలు గద్దలగుంట యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# యూరియా వినియోగం పై అవగాహన సదస్సు

**నమస్తే హైదరాబాద్ :**వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చేపట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని వలేటి వారి పాలెం మండల వ్యవసాయ అధికారి కెవి శేషారెడ్డి తెలిపారు. నేకునాంపురం సింగమనేనిపల్లి గ్రామాల పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులందరూ పంటలలో చీడ పీడలు నివారణకు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలన్నారు. యూరియా వాడకం పై అవగాహన సదస్సు నిర్వహించారు. అధిక మోతాదులో ఎరువులు, పురుగుమందులను వినియోగించరాదన్నారు. ఇలా వాడటం వల్ల తెగుళ్లు అధికమై దిగుబడి తక్కువ అవుతుంది, పెట్టుబడి అధికమై లాభాలు తగ్గుతాయనీ అన్నారు. సేంద్రియ ఎరువుల వినియోగం పెంపొందించి ఆరోగ్యకరమైన



పంటలను పెంచాలని సూచించారు. అధిక రసాయన ఎరువుల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. సేంద్రియ ఎరువుల వినియోగం పెంపొందించాలని తెలియజేసి రైతులకు ఫ్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ కిట్స్ అందజేశారు. రాబోయే పంటల కాలం కి సరిపడా ఎరువుల నిల్వలు సంబంధిత రైతు సేవా కేంద్రంలో నిల్వ ఉంచడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లూరి లక్ష్మమ్మ, కొల్లూరి గోవింద్ , ఐ సి ఆర్ పి సిబ్బంది శివకుమారి, సుశీల, గ్రామ నాయకులు పోకూరి మాల్యాద్రి, డి ఎం ఎం టి రాజా, వి ఆర్ ఓ మస్తాన్, వ్యవసాయ సిబ్బంది రోనీ రేచల్, వంశీకృష్ణ, చరణ్ సాయి పాల్గొన్నారు.

